# పరివర్తన: స్కూలుకి వెళ్లడానికి ఒక సానుకూల ప్రారంభం

**పరివర్తన అభ్యాసం మరియు అభివృద్ధి స్టేట్‌మెంట్‌ను పూర్తి చేయడానికి కుటుంబాలకు సహాయపడడానికి మార్గదర్శకాలు**

## స్కూలుకి వెళ్లడానికి ఒక సానుకూల ప్రారంభం ఎందుకు ముఖ్యమైనది?

స్కూలుకి వెళ్లడానికి ఒక సానుకూల ప్రారంభం అన్నది మీ చిన్నారి కిండర్‌గార్టెన్ నుంచి స్కూలుకి మరియు వారి భవిష్యత్ అభ్యాసానికి మారుతున్నప్పుడు మెరుగ్గా నేర్చుకోవడానికి మరియు సంతోషంగా భావించడానికి సహాయపడుతుంది. సానుకూల దృక్పథం అన్నది మీ చిన్నారి సురక్షితం, విశ్వాసంతో అనుసంధానించబడడానికి సహాయం చేసే మీ చిన్నారి మునుపటి మరియు ప్రస్తుత అనుభవాలపై నిర్మించడం ద్వారా, మీ చిన్నారి యొక్క నిరంతర అభ్యాసం మరియు అభివృద్ధికి కూడా సహాయపడుతుంది. స్కూలుకి వెళ్లడానికి సానుకూల ప్రారంభం అన్నది వారి మరింత దృఢంగా మారడానికి కూడా సహాయపడుతుంది.

## Transition Learning and Development Statement (పరివర్తన అభ్యాసం మరియు అభివృద్ధి స్టేట్‌మెంట్) అంటే ఏమిటి?

చిన్నారుల అభ్యాసం మరియు సంక్షేమానికి మద్దతు ఇవ్వడానికి తొలి బాల్య సేవలు, స్కూల్‌లు, Outside School Hours Care (స్కూలు వెలుపలి సమయ సంరక్షణ)(OSHC) సేవలు మరియు కుటుంబాలు కలిసికట్టుగా కృషి చేస్తాయి. వారు Transition Learning and Development Statement (పరివర్తన అభ్యాసం మరియు అభివృద్ధి స్టేట్‌మెంట్) (TLDS)ను ఉపయోగించి సమాచారాన్ని పంచుకుంటారు. స్కూలుకి వెళుతున్న ప్రతి చిన్నారి కోసం తొలి బాల్య సేవల ద్వారా ఇది రచించబడింది.

TLDS తొలి బాల్య సేవలు మరియు స్కూల్‌ల మధ్య మీ చిన్నారి యొక్క అభ్యాసం, అభివృద్ధి మరియు సంక్షేమం గురించిన సమాచారాన్ని పంచుతుంది. TLDS మీ చిన్నారి యొక్క ఆసక్తులు, నైపుణ్యాలు మరియు సామర్థ్యాల త్వరిత వీక్షణను అందిస్తుంది మరియు మీ చిన్నారికి మద్దతు ఇవ్వడానికి వ్యక్తిగతంగా వ్యవహరించే పద్ధతులు మరియు బోధనా వ్యూహాలను గుర్తిస్తుంది.

మీ చిన్నారి స్కూలుకి వెళ్లడం ప్రారంభించినప్పుడు మీరు వారి అభ్యాసాన్ని అర్థం చేసుకొని మద్దతు ఇవ్వడానికి TLDS మీకు సహాయపడుతుంది. మీ చిన్నారి గురించి తెలుసుకోవడానికి మరియు తగినటువంటి బోధనా కార్యక్రమాలను రూపొందించడానికి ఫౌండేషన్ ఉపాధ్యాయులకు TLDSలోని సమాచారం సహాయపడుతుంది. మీ చిన్నారి OSHCలో ఉండబోతున్నట్లైతే, TLDS అక్కడ కూడా వారి సమయాన్ని ప్లాన్ చేయడానికి సహాయపడుతుంది.

TLDS మీ చిన్నారి పేరు, పుట్టిన రోజు, మరియు ఫోటో, అదే విధంగా మీ పేరు మరియు సంప్రదింపు సమాచారంతో సహా కొన్ని వ్యక్తిగత వివరాలను కలిగి ఉంటుంది. మీ చిన్నారి సహాయపడగలిగే ఇతర తొలి బాల్య నిపుణుల యొక్క పేరు మరియు సంప్రదింపు వివరాలను కూడా ఇది కలిగి ఉండవచ్చు.

స్కూలుకి వెళ్లడం ప్రారంభానికి ముందు మీరు మరియు మీ చిన్నారి కలిసికట్టుగా పాల్గొనగలిగే స్కూలు కార్యకలాపాల పరివర్తనలో ఒకటిగా మీ చిన్నారి TLDSకి దోహదపడుతుంది.

## నా చిన్నారి TLDSను నేను ఎలా యాక్సెస్ చేయగలను?

మీ చిన్నారి తొలి బాల్య సేవ అన్నది మీకు ఆన్‌లైన్ TLDS సాధనానికి ఒక లింక్‌ను ఇస్తుంది. TLDSని పూర్తి చేయడానికి ఆన్‌లైన్ TLDS ఒక చక్కటి మార్గంగా ఉంది.

మీరు ఆన్‌లైన్ సాధనాన్ని ఉపయోగించలేకపోతే, బదులుగా మీరు ఒక కాగితం నకలును అడగవచ్చు.

## TLDSలో ఏ భాగాన్ని నేను భర్తీ చేయాల్సి ఉంది?

*విభాగం 1* మరియు *1.1* లను మీ చిన్నారి తొలి బాల్య విద్యావేత్త ద్వారా భర్తీ చేయాల్సి ఉంది.

*విభాగం 1.2*ని మీ చిన్నారి వృద్ధి జాప్యం లేదా వైకల్యాన్ని కలిగి ఉంటే మీ చిన్నారి తొలి బాల్య విద్యావేత్త ద్వారా భర్తీ చేయించవచ్చు. మీ చిన్నారికి సహాయం చేసే ఇతర నిపుణులను కూడా ఈ భాగానికి జోడించవచ్చు.

*విభాగం 2: చిన్నారి*ని మీ చిన్నారి గురించి బాగా తెలిసిన వయోజనుడి ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇది మీరు లేదా వారి తొలి బాల్య విద్యావేత్త కావచ్చు.

*విభాగం 3: కుటుంబం*ని మీరు భర్తీ చేయాల్సి ఉంటుంది. మీ ఇన్‌పుట్ ముఖ్యమైనది. ఈ భాగంలో ఉన్న ప్రశ్నలు మీ చిన్నారి ఆసక్తులు, అదే విధంగా స్కూలులో మీ చిన్నారి కోసం మీ ఆలోచనలు మరియు ఆశలను మీరు పంచుకోవడానికి సహాయపడతాయి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం అన్నది మీ చిన్నారికి ప్రతిస్పందించడానికి మరియు అర్థం చేసుకోవడానికి ఉపాధ్యాయులు మరియు OSHC సిబ్బంది (వర్తించే పక్షంలో)కి సహాయపడుతుంది, ఇది వారి అభ్యాసం మరియు అభివృద్ధికి మద్దతు ఇస్తుంది.

## TLDS పూర్తయిన తరువాత ఏమి జరుగుతుంది?

TLDS పూర్తయిన తరువాత, మీ తొలి బాల్య విద్యవేత్త మీకు పూర్తయిన ఒక నకలును ఇస్తారు.

మీ తొలి బాల్య విద్యావేత్త మీ చిన్నారి స్కూలు మరియు OSHC సేవ (వర్తించే పక్షంలో)తో పూర్తయిన TLDSను కూడా పంచుకుంటారు.

మీ చిన్నారి ఏ స్కూలుకి వెళ్లాలో మీకు ఖచ్చితంగా తెలియకపోతే, మీ తొలి బాల్య విద్యావేత్త మీకు TLDS యొక్క రెండవ నకలను మీకు అందచేస్తారు. మీ చిన్నారిని నమోదు చేసేటప్పుడు మీరు దీనిని స్కూలుకి ఇవ్వగలరు.

మీరు *విభాగం 3:*ని పూర్తి చేయకపోతే కుటుంబం, మీ చిన్నారి తొలి బాల్య విద్యావేత్త స్కూలు మరియు OSHC సేవ (వర్తించే పక్షంలో)తో ఇతర పూర్తయిన విభాగాలను పంచుకుంటారు మరియు పంచుకున్నదాని నకలును మీకు ఇస్తారు.

స్కూల్‌ల నుంచి పరిశోధన మరియు అభిప్రాయం సూచించేది ఏంటంటే ఈ సమాచారాన్ని పంచుకోవడం అన్నది విజయవంతమైన స్కూలుకి పరివర్తనను మద్దతు ఇస్తుంది. మీ చిన్నారి స్కూలుతో TLDsని పంచుకోరాదని మీరు కోరుకుంటే, దీనిని మీ చిన్నారి తొలి బాల్య విద్యావేత్తతో దయచేసి చర్చించండి.

సరైన మరియు సురక్షితమైన సమాచారం Victorian విద్య మరియు సంరక్షణ నిపుణులు చిన్నారి సంక్షేమం మరియు సురక్షితను నిర్ధారించడానికి అవసరమైన జ్ఞానం మరియు సమాచారాన్ని కలిగి ఉండడానికి సహాయపడుతుంది.

మరింత సమాచారం కోసం, సందర్శించండి https://www.vic.gov.au/information-sharing-schemes-and-the-maram-framework

## మరింత సమాచారం కోసం

మరింత తెలుసుకోవడానికి, మీరు సందర్శించండి www.vic.gov.au/transition-school-resources-families

ఇదే లింక్ వద్ద అనేక కమ్యూనిటీ భాషలలో కూడా ఈ సమాచారం అందుబాటులో ఉంది: www.vic.gov.au/transition-school-resources-families